క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



పాందుగల(మైలవరం): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలోని బీసీ ఏరియాలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాలతో మండల పరిషత్ నిధులు రూ.6.50 లక్షలతో డ్రెయినేజీల నిర్మాణాన్ని సోమవారం ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటమ్మ, పంచాయతీ కార్యదర్శి రఫీ, మాజీ సర్పంచ్ డి.చలపతిరావు, నాయకులు ఇస్లావత్ స్వామి, కోడె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ఇబ్రహీంపట్నం: స్థానిక జాకీర్‌హుస్సేన్ కళాశాల రోడ్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆర్టీసీ బస్‌డిపో సమీపంలో నిలిచిన వర్షపు నీటిని పారిశుద్ధ్య కార్మికులతో యుద్ధ ప్రాదిపతికన బయటకు పంపేచే చర్యలను మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం చేపట్టారు. జాతీయ రహదారి కాలువలో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో కళాశాల రోడ్డుపై వర్షం నీరు చేరింది. దీంతో స్థానికులు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. తక్షణమే స్పందించిన కమిషనర్ నీటి నిల్వలు రోడ్డుపై లేకుండా బయటకు పంపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కనకదుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ



తిరువూరు: ఆషాఢ మాసం సందర్భంగా తిరువూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహిళలు సోమవారం విజయవాడ కనకదుర్గాదేవికి ఆషాఢ సారె సమర్పించారు. తిరువూరు నాగార్జున స్కూలు ఉపాధ్యాయినులు సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారెను తిరువూరులోని గౌరీ కేదారేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు.

విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి

రెడ్డిగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని మండల విద్యాశాఖను అగ్రభాగంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని మండల విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు. ఎస్టీయూ రెడ్డిగూడెం మండల శాఖ తరపున మండలానికి ఇటీవలే బదిలీపై వచ్చిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.విష్ణు ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి పి.రమేష్, రెడ్డిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం జి.ధర్మశీల, స్టేట్ బ్యాంకు మేనేజర్ జి. ఉమామహేశ్వరరావు కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ బి.విష్ణు ప్రసాద్, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.అనిల్‌కుమార్, ఎస్‌కే అబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలపై అవాస్తవాలు నమ్మకండి

ఇబ్రహీంపట్నం: దాములూరు ఉర్దూ పాఠశాల మూసివేస్తున్నట్లు ఓ పత్రికల్లో వచ్చిన అవాస్తవాలు నమ్మవద్దని ఎంఈఓ సీహెచ్ పుష్పలత తెలిపారు. ఉర్దూ పాఠశాలపై ఓ పత్రికలో వచ్చిన అవాస్తవ కథనాలు సోమవారం ఒక ప్రకటనలో ఆమె ఖండించారు. గతంలో సీఎస్ఐ పాఠశాలలో 70మంది విద్యార్థులు ఉండగా ఉర్దూ పాఠశాలలో ఎనిమిదిమంది ఉండేవారని గుర్తు చేశారు. 2013లో సీఐఎస్ యాజమాన్యం పాఠశాల నిర్వహించకపోవడంతో అక్కడి వారిని ఉర్దూ పాఠశాలలో చేర్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 108మంది విద్యార్థుల్లో 72మంది ఇంగ్లిష్ మీడియం, 36మంది మైనార్టీ పిల్లలో ఎక్కువ మంది ఇంగ్లిష్ మీడియంలో ఉన్నారన్నారు. ఇంగ్లిష్‌కు ముగ్గురు ఉర్దూకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించినట్లు తెలిపారు. రెండు మీడియంలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

నేడు 'జగనన్న సురక్ష'

తిరువూరురూరల్: మండలంలోని రెండు గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తిరువూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. లక్ష్మీపురం, గానుగపాడు గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో పలువురు అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే 'జగనన్న సురక్ష'

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



పోతురెడ్డిపల్లిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: అర్హత ఉండి పథకాలు రాని ప్రజల సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని పోతురెడ్డిపల్లిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్ చేతుల మీదుగా 485 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల గడప వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన గొప్ప పరిపాలనాధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. గ్రామంలో ఈ నాలుగేళ్లలో రూ.14.20 కోట్లను గ్రామస్తులకు వివిధ పథకాల కింద ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. నూజివీడు పట్టణంలో రూ.21 కోట్లతో ఏరియా ఆస్పత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇన్ని పనులు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేపల్లి శిరిష, వైస్ ఎంపీపీ అక్కినేని శ్రీవాణి, సర్పంచ్ తగరం సుజాత, మండల ప్రత్యేకాధికారి ఎస్.రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ వీపీ విజయ్‌కుమార్, వైస్ సర్పంచ్ అక్కినేని వెంకట రామన్, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టిబాబు, ఏఓ చాముండేశ్వరి, సీడీపీఓ ఎస్‌వై నూరాణి, హెచ్ఓ హేమ పాల్గొన్నారు.

నూగొండపల్లిలో 'జగనన్న సురక్ష'

ఆగిరిపల్లి (నూజివీడు): మండలంలోని నూగొండపల్లిలో సోమవారం సర్పంచ్ కందుల మల్లీశ్వరి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు మాట్లాడుతూ అర్హత ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు రాకపోతే అర్జీని అందజేసినట్లయితే సమస్యను అధికారులు పరిష్కరిస్తారన్నారు. అనంతరం 622 సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ వెంకటరత్నం, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీఓ పీ శంకర్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు హరిబాబు, విక్రమ్, భాస్కర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: మండలంలోని నరసాపురం-1, తెల్లదేవరపల్లి గ్రామ సచివాలయాలవద్ద జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ సోమవారం తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పార్టీలకతీతంగా..

ముసునూరు: కుల, మత, వర్ణ, వర్గ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యం అని వైస్ ఎంపీపీ రాజానాయన, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజీంద్రన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దాసరి సుధ అధ్యక్షతన సోమవారం చెక్కపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమ గ్రామ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 856 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ సభ్యురాలు పుష్పావతి, ఎంపీడీఓ జి.రాణి, డీటీ ఎమిలీ కుమారి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ పాల్గొన్నారు.



చెక్కపల్లిలో ధ్రువీకరణ పత్రాల పంపిణీ

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని చీపురుగూడెంలోని సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా ధ్రువపత్రాలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పెల్లుబికిన ఆగ్రహం

నిరసన ప్రదర్శన చేసిన వలంటీర్లు

నూజివీడు: వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పట్టణంలోని చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ తమపై నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము ఉమెన్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నారనడం సమంజసం కాదన్నారు. తక్షణమే తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రాము, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిల్లా చరణ్, వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

భవానీపురం(విజయవాడపశ్చిమ): వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని ఏపీ గ్రామ/వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎండీ జానీ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన వలంటీర్లకు సంఘీభావం తెలిపారు.

ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఫిర్యాదు

వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలం వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీపట్నం పీఎస్‌లో సీఐ పీ శ్రీనుకు ఫిర్యాదు చేశారు.

చాట్రాయిలో..

చాట్రాయి: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని చాట్రాయి సెంటర్లో గ్రామ వలంటీర్లు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. తమపై చేసిన వ్యాఖ్యలు విరమించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

దిష్టిబొమ్మ దహనం

తిరువూరు: వలంటీర్ల వ్యవస్థను కించపరుస్తూ పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు సోమవారం తిరువూరులో వార్డు వలంటీర్లు నిరసన తెలిపారు. స్థానిక 16,17 వార్డులలో వలంటీర్లు నిరసన ప్రదర్శన జరిపిన అనంతరం పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజలకు స్వచ్ఛందంగా వలంటీర్లు సేవలందిస్తుంటే జనసేన నేత పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని వైఎస్సార్ సీపీ వార్డు కన్వీనర్లు తిరుమలశెట్టి వేణు, జాకీర్ ఖండించారు.

ముసునూరులో..

ముసునూరు: పవన్ కల్యాణ్ తక్షణమే వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల సచివాలయ కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, కాట్రేనిపాడు సచివాలయ కన్వీనర్ కంబాల దాసు డిమాండ్ చేశారు. మండల కేంద్రం ముసునూరులో సోమవారం సాయంత్రం గ్రామ వలంటీర్లు భారీ ర్యాలీ, మానవహారంతో పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి (నూజివీడు): పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలకు మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో సోమవారం వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు సాదం గోపినాథ్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిమటా శ్రీనివాసరావు, నాయకులు రాజేష్, భాస్కరప్రసాద్ పాల్గొన్నారు.



కొండపల్లిలో వలంటీర్లతో కలిసి నిరసన తెలుపుతున్న జానీ పాషా



ఆగిరిపల్లిలో నిరసన తెలుపుతున్న వలంటీర్లు



ముసునూరులో వలంటీర్ల మానవహారం



నూజివీడులో పవన్‌కల్యాణ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వలంటీర్లు



తిరువూరులో పవన్ వ్యాఖ్యలకు వలంటీర్ల నిరసన

ఉద్యోగుల సొసైటీ స్థలాలపై కలెక్టర్ విచారణ

తిరువూరు: స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంపు కాలనీలో గతంలో ప్రభుత్వోద్యోగులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాల విషయంలో నెలకొన్న వివాదంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సోమవారం విచారణ నిర్వహించారు. నాలుగో తరగతి ఉద్యోగులు, ఇరిగేషన్ ఉద్యోగులు, పోలీసు ఉద్యోగులు వేర్వేరుగా హౌసింగ్ సొసైటీలుగా ఏర్పడి ప్రభుత్వం నుంచి నివేశన స్థలాలు పొందారు. తమకు కేటాయించిన స్థలాలను నాలుగో తరగతి ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ ఆక్రమించిందని ఇరిగేషన్ సొసైటీ ఉద్యోగులు లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా, పలుమార్లు సహకార అధికారులు, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. లోకాయుక్త ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఈ వివాదంపై తిరువూరు తహసీల్దారు, సబ్ రిజిస్ట్రార్‌తో పాటు సొసైటీల నిర్వాహకులను విచారించారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

గంపలగూడెం: అమ్మిరెడ్డిగూడెంలో శ్మశాన వాటికను ఏర్పాటు చేసి తగిన వసతులు కల్పించాలంటూ గ్రామానికి చెందిన కొందరు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బాలకృష్ణారెడ్డికి అందజేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు.

డెంగీ నివారణ మాసోత్సవం

రెడ్డిగూడెం: స్థానిక పీహెచ్‌సీలో డెంగీ నివారణ మాసోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నకేశవరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. తాగిన కొబ్బరి బొండాలు, పనికిరాని టైర్లు, ఇనుప వస్తువులు మొదలైనవి ఇంటి పరిసరాలలో ఉండకూడదన్నారు. కిటికీలకు ఇనుప మెస్‌లను పెట్టాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జ్వరాలు వస్తే పీహెచ్‌సీలో వైద్యం చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వి.శ్యాం సుందరరావు, పీహెచ్ఎన్ లక్ష్మీ, హెచ్‌వీ భవానీ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

మైలవరం: మైలవరం శివారు కొత్తగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లే-అవుట్ కామన్ సైట్స్‌లో నిర్మించిన ఆక్రమణలను రెవెన్యూ అధికారులు సోమవారం తొలగించారు. పూరగుట్ట జగన్న కాలనీ లేఅవుట్‌లో అభివృద్ధి కోసం విడగొట్టిన కామన్ సైట్‌లలో ఇటీవల గుడిసెలు, బడ్డీ కొట్లు వెలుస్తున్నాయి. రోజు రోజుకూ ఆక్రమణలు పెరుగుతుండటంతో రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించింది. తహసీల్దారు శ్రీనివాస్ ఆదేశాలతో అధికారులు జేసీబీలతో తొలగింపజేశారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

చాట్రాయి: వరి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ అధికారి బి.శివ శంకర్ తెలిపారు. మండలంలోని చాట్రాయిలో వేస్తున్న వరినాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 11,500 ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరి సాగు చేస్తున్నారని, ఐదు సెంట్ల నారుమడిలో రెండు కేజీల నత్రజని, కిలో భాస్వరం, కిలో పొటాష్ కలిగిన ఎరువులను దుక్కిలో వాడాలని చెప్పారు.

విద్యార్థులు సమాజ సేవలో పాల్గొనాలి

మైలవరం: విద్యార్థులు సమాజ సేవలో కూడా పాల్గొనాలని లయన్స్ క్లబ్ పాస్ట్ మల్టిపుల్ చైర్‌పర్సన్, ఫౌండర్ ఫామిలీ మెంబర్ ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఎస్‌వీఎన్ నివృత్‌రావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్ మొత్తం రూ.20.75 లక్షల విలువ చేసే చెక్‌లను 83 మంది విద్యార్థులకు సోమవారం అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నివృత్‌రావు మాట్లాడుతూ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని ఇంత మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. నార్త్ సౌత్ ఫౌండేషన్, ఇండియా మేనేజింగ్ ట్రస్టీ చార్టెడ్ అకౌంటెంట్ జేఎస్ఆర్ ప్రసాద్, ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ హెల్త్ డిస్ట్రిక్ట్ 316డి లయన్ కామినేని అచ్యుతబాబు, ప్రిసైడింగ్ ఆఫీసర్ నార్త్ సౌత్ ఫౌండేషన్, విజయవాడ చాప్టర్ కో-ఆర్డినేటర్, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్స్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ సూరపనేని వెంకటరత్నం, కళాశాల ప్రెసిడెంట్ జీ.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అప్పారావు ప్రసంగించారు.



స్కాలర్‌షిప్స్ అందుకున్న విద్యార్థులతో అతిథులు, కళాశాల యాజమాన్యం

రాయితీపై టమాటాల పంపిణీ



నూజివీడు: టమాటా ధరలు ఆకాశన్నంటడంతో ప్రజలకు భారం కాకూడదనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయితీపై కిలో రూ.50కు రైతుబజార్ల ద్వారా టమాటాలను అందజేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని రైతుబజారుకు ఒక టన్ను టమాటాలను ప్రభుత్వం సరఫరా చేయగా వాటి పంపిణీని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాముతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ టమాటా సాగు ఒక్కసారిగా పడిపోవడంతోనే పెద్ద ఎత్తున ధర పెరిగిందన్నారు. ఒకరికి కిలో చొప్పున రూ.50కు విక్రయిస్తున్నట్లు తెలిపారు. టమాటా ధర తగ్గేవరకు పంపిణీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సత్యనారాయణ, ఎస్టేట్ అధికారి పుష్పవల్లి పాల్గొన్నారు.

హామీలకు మించి సంక్షేమ పథకాల అమలు

ఎమ్మెల్యే రక్షణనిధి

తోటమూల(గంపలగూడెం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు మించి ప్రజాశ్రేయస్సు కోసం సంక్షేమ పథకాలను అమలుపర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. గంపలగూడెం మండలం పెద్దకొమిర సచివాలయం పరిధిలోని తోటమూలలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ స్కీమ్‌ల ద్వారా ఆయా కుటుంబాలకు ఒనగూరిన ప్రయోజనం వివరించి, ముద్రించిన బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా వై-జంక్షన్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు మంచి జరగాలంటే 2024లో వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రజలు మరో మారు వైఎస్సార్ సీపీకి అధికారం కట్టబెట్టాలన్నారు. 21 సచివాలయాల పరిధిలో కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ జీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కే శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నాయకులు నర్సారెడ్డి, చెన్నకేశవరెడ్డి, వై చిన్నరామిరెడ్డి, అంజియ్య, వెంకటేశ్వరరావు, రాంబాబు, లక్ష్మినారాయణ, భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.



తోటమూలలో సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

మెరుగైన విద్యనందించేందుకు కృషి

గంపలగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే దిశలో భాగంగా ప్రతి తరగతికి ఏర్పాటు చేసిన తొమ్మిది డిజిటల్ బోర్డులను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం అమలుతో పాఠశాలల్లో వసతులను, విద్యార్థులకు జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం, జగనన్న విద్యాకానుక ద్వారా కావాల్సిన పుస్తకాలు, దుస్తులు ఇతర వస్తువులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా అందజేస్తోందన్నారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు నరసింహారావు, ఎంపీడీఓ పిచ్చిరెడ్డి, ఎంఈఓ నరసింహారావు, ఇన్‌చార్జి హెచ్ఎం కిరణ్ పాల్గొన్నారు.

సొసైటీల సీఈఓలకు ఘన సన్మానం

గంపలగూడెం: 2022-23 ఆర్థిక సంవత్సరంలో నూరుశాతం రుణాల రికవరీకి కృషి చేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీఈఓలకు ఘన సన్మానం లభించింది. గంపలగూడెం కేడీసీసీ బ్యాంకులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు సంబంధిత పది మంది సీఈఓలకు శాలువా కప్పి సన్మానించారు. రైతులకు సొసైటీల ద్వారా మెరుగైన సేవలను అందజేయడంతో పాటు, రుణాలను తిరిగి వసూలు చేయడంలో సీఈఓల కృషిని ప్రశంసించారు. సీఈఓలు ఏ వెంకటనరసయ్య, షేక్ సుభానీ, ఎస్ నరసింహారావు, షేక్ ఉస్మాన్, సుగ్గల కృష్ణ, బి. శ్రీనివాసరావు, ఏ. శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మోహన్‌రావు, వెంకటేశ్వర్లును సన్మానించారు. మేనేజర్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.



సొసైటీల సీఈఓలను సన్మానించిన చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు

ఉమా.. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఏమిచేశావ్?

ఎమ్మెల్యే రక్షణనిధి

తోటమూల(గంపలగూడెం): బస్‌యాత్ర పేరిట మాజీ మంత్రి దేవినేని ఉమా, ఇతర పార్టీ నాయకులతో కలిసి గంపలగూడెం మండలంలోని కట్టలేరు వద్ద సెల్ఫీ దిగటం విడ్డూరంగా ఉందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. ఇటీవల టీడీపీ నాయకులు బస్‌యాత్ర నిర్వహించిన సందర్భంగా కట్టలేరుపై హైబ్రిడ్జి నిర్మాణం విషయమై రాజకీయం చేస్తూ చేసిన విమర్శలను ఎమ్మెల్యే సోమవారం తోటమూల మాట్లాడుతూ తిప్పికొట్టారు. తోటమూల-వినగడప గ్రామాల నడుమ కట్టలేరుపై గతంలో కట్టిన లోలెవల్ వంతెన 2018 సంవత్సరంలో ధ్వంసం అయ్యిందన్నారు. ఆనాడు రాష్ట్రంలో మంత్రిగా పనిచేస్తూ కొత్త వంతెనకు నిధులు సమకూర్చలేని 'నీకు నన్ను విమర్శించే స్థాయి లేదు' అని ఉమాకు ఎమ్మెల్యే రక్షణనిధి హితవు పలికారు. కట్టలేరుపై హైబ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరువూరు పర్యటన సందర్భంగా రూ.26 కోట్లు ప్రకటించి ఉన్నారని, ఆ మాట ప్రకారం వంతెన నిర్మాణం తప్పక చేస్తామన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సంస్కృతి తమ ప్రభుత్వానిదని పేర్కొన్నారు.

'ఉమా.. నీ డ్రామాలు ఆపు'

జి.కొండూరు: మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తన పాపాలను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామాలకు తెరలేపాడని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ కాజా బ్రహ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ వేములకొండ రాంబాబు అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రలో భాగంగా దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండడం చూసి ఓర్వలేని ఉమా, ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలగలేరు, ముత్యాలంపాడు గ్రామాల పరిధిలో పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో లాభపడిన వారిలో 90శాతం మంది టీడీపీకి చెందిన రైతులే ఉన్నారని చెప్పారు. సర్పంచ్ అరుణ, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రూ.12 కోట్లతో ఉపాధి హామీ పనులు

జి.కొండూరు: ఉపాధి హామీ పథకం కింద జి.కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 2022-23 సంవత్సరానికిగానూ రూ.12 కోట్లతో 1,305 పనులను పూర్తి చేసినట్లు డ్వామా పీడీ జె.సునీత తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని అధికారులు సోమవారం నిర్వహించారు. పీడీ సునీత ఉపాధి హామీ పథకం కింద మండల పరిధిలో జరిగిన పనులు, చెల్లింపులు, కొలతలు వంటి అంశాలపై రికార్డులను పరిశీలించారు. కొన్ని చోట్ల మస్టర్స్ మిస్టేక్స్, కొలతలలో వ్యత్యాసాలను గుర్తించి రూ.13,200ను రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ అనురాధ, ఏపీఓ ప్రమీలారాణి పాల్గొన్నారు.



ప్రజావేదికలో ఉపాధి పనుల వివరాలను తెలుసుకుంటున్న పీడీ సునీత

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ

ఇబ్రహీంపట్నం: శాంతివన్ యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకాలనీలోని కల్యాణ మండపంలో ఈ నెల 12 నుంచి 25వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు లంకే జనార్దన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, దేహశుద్ధి తదితర అంశాలు ప్రయోగాత్మకంగాచేసి చూపించి వాటి వలన కలిగే ప్రయోజనాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.